31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
శుక్రవారం, సెప్టెంబర్ 18, 2026 పేజీలు : 8

## గిరిజనులకు రిజర్వేషన్లు పెంచిన ఘనత కేసీఆర్ దే

### -మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి




**చురకలు విలేకరి, బీర్ పూర్ , సెప్టెంబర్ 17:** గిరిజనులకు రిజర్వేషన్లు పెంచిన ఘనత కేసీఆర్ దేనని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మేడారం తండా, ధర్మానాయక్ తండాలో గిరిజనుల రిజర్వేషన్‌ను 6 నుంచి 10 శాతానికి పెంచిన సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి గిరిజనులు క్షీరాభిషేకం చేశారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ ముఖ్య అతిథులుగా హాజరై సేవాలాల్, మేరమ్మ యాడి ఆలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను గిరిజనులకు కల్పించేందుకు కేసీఆర్ జనాభా ప్రాతిపదికన 2017 సెప్టెంబర్ 17న రిజర్వేషన్‌ను 10 శాతానికి పెంచారని, సుప్రీంకోర్టు 50 శాతం పరిమితి ఉన్నా కేంద్రాన్ని ఒప్పించే ప్రయత్నం చేశారన్నారు. రిజర్వేషన్ పెంపుతో విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో-మిగతా 2లో

## అస్తిత్వ పోరాట ప్రతీక తెలంగాణ

- సాయుధ పోరాటం నుంచి రైతాంగ పోరాటం వరకు మరువలేని చరిత్ర
- జిల్లా అభివృద్ధికి సంక్షేమానికి సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు
- ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో మంత్రి లక్ష్మణ్ కుమార్



**చురకలు ప్రతినిధి కరీంనగర్:** తెలంగాణ రాష్ట్రం అంటే ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదని అస్తిత్వ పోరాటానికి ప్రత్యేకగా తెలంగాణ నిలుస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని పోలీస్ గ్రౌండ్స్ లో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి లక్ష్మణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మొదట కరీంనగర్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లు అర్పించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రతో పాటు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలాంతో కలిసి వేడుకల్లో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ "తెలంగాణ ప్రజాపాలన" వేడుకలకు హాజరైన తెలంగాణ పోరాట యోధులకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, అధికారులకు, నగర ప్రముఖులకు, జర్నలిస్టులకు, ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 17 సెప్టెంబర్ 1948 సంవత్సరంలో తెలంగాణ నిజాం చెర నుండి విముక్తి పొంది, అఖండ భారత్ లో విలీనమైంది ఈ రోజు అని గుర్తు చేశారు.ఇంతటి ప్రాముఖ్యత గల సెప్టెంబరు 17వ తేదీని "తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం"గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్రం అనేది ఒక భౌగోళిక స్వరూపం మాత్రమే కాదని ఇది ఒక అస్తిత్వ పోరాటానికి ప్రతీక అని మంత్రి అన్నారు.అనాదిగా అణగదొక్కబడిన తెలంగాణ ప్రాంతంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం దశాబ్దాలుగా పోరాటాలు నిరంతరం కొనసాగాయని అన్నారు. నాటి ప్రఖ్యాతి గాంచిన "తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం" నుండి నేటి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వరకు ఉవ్వెత్తున చేసిన అనేక పోరాటాలు చరిత్రలో ప్రసిద్ధిగాంచాయని అన్నారు.తెలంగాణ గడ్డపై జన్మించి ఈ ప్రాంతాన్ని సుసంపన్నం చేసిన ఆనాటి వీరయోధులకు జోహార్లు అర్పిస్తున్నమని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని మంత్రి తెలిపార. "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" పురస్కరించుకుని మన జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "మహాలక్ష్మీ" పథకంలో భాగంగా 9 డిసెంబర్ 2023న ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని జిల్లాలో-మిగతా 2లో

### తెలంగాణకు కేసీఆర్ పాలనే
## శ్రీరామరక్ష



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 17 :** తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో గురువారం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి జాతీయ జెండాను, పార్టీ జెండాను ఎగురవేసి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అంటేనే కేసీఆర్ అని, ఆంధ్రా కబంధ హస్తాల నుంచి తెలంగాణకు విముక్తి కలిగించిన ప్రదాత కేసీఆర్ అని అన్నారు. డిప్యూటీ స్పీకర్ పదవిని తృణప్రాయంగా త్యాగం చేసి టీఆర్ఎస్ ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ పాలనలోనే తెలంగాణకు ప్రపంచ పటంలో గుర్తింపు వచ్చిందని, గ్రామాల్లో ఊహించని అభివృద్ధి జరిగిందని, గిరిజనులకు 6 నుంచి 10 శాతానికి రిజర్వేషన్ కల్పించారని, విద్యుత్ ఉత్పత్తిని నాలుగింతలు పెంచి 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును దూరదృష్టితో నిర్మించారని, రివర్స్ పంపింగ్ ద్వారా సాగునీరు అందించారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పంపింగ్ చేయకపోవడంతో కాలువల్లో నీరు లేక భూగర్భ జలాలు పడిపోయాయని విమర్శించారు. యూరియాపై యాప్ పేరిట ఆంక్షలు పెట్టడం, విద్యుత్ కోతలు నిజాం పాలనను తలపిస్తున్నాయన్నారు. తెలంగాణ భవిష్యత్ కేసీఆరేనని, ఆయన నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని అన్నారు.మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ నిజాం పాలనలో ఇబ్బందులు పడిన ప్రజలకు సెప్టెంబర్ 17న నిజామె న స్వాతంత్ర్యం లభించిందని, కేసీఆర్ పదేళ్ల బంగారు పాలన అందించారన్నారు.బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో జిల్లాను ఆదర్శంగా నిలుపుతాం

- ప్రతి కుటుంబం ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ మంత్రి అజాహారుద్దీన్





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 17:** అన్ని రంగాల్లో జిల్లాను ఆదర్శంగా నిలుపుతామని, ప్రతి కుటుంబం ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజాహారుద్దీన్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మైనారిటీ వెల్ఫేర్, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి అజాహారుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అజాహారుద్దీన్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొంది ప్రజాస్వామ్య భారతదేశంలో అంతర్భాగమైన చారిత్రాత్మక రోజు అని అన్నారు. ఈ చారిత్రక ఘట్టానికి 78 సంవత్సరాలు పూర్తై, 79వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా ఘనంగా నిర్వహిం చుకుంటున్నామన్నారు. నాటి తెలంగాణ ప్రజల త్యాగాలు, పోరాటాలు, స్వాభిమాన ఆకాంక్షలు మనకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రజా పాలన అందించడం, ప్రతి -మిగతా 2లో

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ విప్
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బిగితె



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, సెప్టెంబర్ 17:** ప్రజా పాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం ఆవరణలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఆవిష్కరించారు.-మిగతా 2లో

## మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ (17):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న సత్యస్వామి, రమేష్‌లు ఇబ్రహింపట్నం మండల ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎన్నిక కావటం పట్ల గురువారం ఆర్ యం పీ,పియం పి అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రటరీ పెంట లింబద్రి ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనతరం పెంట లింబద్రి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం వారి కృషికి దక్కిన గుర్తింపు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదండపాణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 17:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. మండల శాఖ అధ్యక్షుడు గోపతి జనార్దన్ జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దుబ్బాక సాగర్, మండల సీనియర్ నాయకులు పారివెల్లి జీవన్ రావు, సంగ వెంకటగిరి, గట్ల రాజేందర్, మెరుగు సుభాష్, గుమ్మల సతీష్, కొల్లూరి జితేందర్, కరీడే చక్రపాణి, రామగిరి రాజు,ఏదునూరి రాజేందర్, కొడురుపాక లక్ష్మణ్ , ద్యావనపల్లి అశోక్, కండెం సాయి, గాడిపల్లి నరేష్, సంకోజు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన రైసుద్దీన్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్, 17 :** తెలంగాణ విలీన దినోత్సవం, తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి రైసుద్దీన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మెట్‌పల్లి పట్టణ ప్రజలకు తెలంగాణ విలీన దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు ఘన నివాళులు అర్పించారు.ప్రజల ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయమే ప్రజా పాలనకు పునాదులని ఎండి రైసుద్దీన్ పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, జగిత్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి, కౌన్సిలర్లు బత్తుల నరేష్, పందిరి రమేష్, నరేష్ పాల్గొన్నారు.

# అస్తిత్వ పోరాట ప్రతీక తెలంగాణ

**మొదటి పేజీ తరువాయి....**
మహిళలు, బాలికలు సద్వినియోగం చేసుకుంటున్నారని ఇప్పటి వరకు రూ. 8 కోట్ల 38 లక్షల ప్రయాణాలు చేసి, తద్వారా రూ. 383 కోట్ల 56 లక్షల రూపాయల లబ్ధి పొందారని మంత్రి తెలిపారు. పౌరసరఫరాల శాఖ ద్వారా కరీంనగర్ జిల్లాలో ఇప్పటి వరకు ఒక లక్షా 58 వేల లబ్ధిదారులకు 11 లక్షల 93 వేల గ్యాస్ సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేయడం జరిగిందని ఇందుకు గాను 39 కోట్ల 44 లక్షల రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని వివరించారు. "గృహజ్యోతి" పథకం ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేస్తోందని జిల్లాలో ఒక లక్షా 73 వేల 627 సర్వీసులకు గాను ఇప్పటివరకు రూ. 190 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని వివరించారు."రైతుభరోసా" పథకం ద్వారా ఈ వానాకాలం పంటకు గాను ఒక లక్షా 92 వేల 628 మంది రైతులకు 206 కోట్ల 82 లక్షల రూపాయలను జమ చేయడం జరిగిందని గత యాసంగిలో సన్నరకం ధాన్యం విక్రయించిన 28 వేల 659 మంది రైతులకు 71 కోట్ల 17 లక్షల రూపాయల బోనస్ జమ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.జిల్లాలో మొదటి విడతలో 10 వేల 969 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఇప్పటికే 8 వేల 974 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని గృహ నిర్మాణాన్ని బట్టి దశలవారీగా ప్రభుత్వం 222 కోట్ల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలలో జమ చేసిందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి 1500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని డబుల్ బెడ్ రూమ్ గృహ నిర్మాణంలో భాగంగా 2 వేల 769 ఇండ్లు ప్రారంభించగా ఒక వెయ్యి 296 పూర్తయ్యాయని మంత్రి తెలిపారు.అంతేకాకుండా ఇంటి పైకప్పు మార్చుకునేందుకు ప్రతి నియోజకవర్గానికి 500 మంది లబ్ధిదారులకు అవకాశం కల్పిస్తున్నామని ఇందుకోసం ప్రతి గృహానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు.జిల్లాలో ఒక లక్ష 30 వేల 42 మంది లబ్ధిదారులకు ప్రతి నెలా 29 కోట్ల 99 లక్షల రూపాయల చేయూత పింఛన్లు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన మరింత మందికి కొత్త పింఛన్లు అందించేందుకు ఇంటింటి సర్వే పూర్తయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లాలో ఇప్పటి వరకు 47 వేల 798 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని 98 వేల 482 మంది కుటుంబ సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేశామని జిల్లాలో 3 లక్షల 22 వేల 198 కుటుంబాలకు గాను ప్రతి నెలా 6 వేల 63 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణి చేస్తున్నామని రేషన్ కార్డుదారులందరికీ స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి లక్ష్మణ్ కుమార్ వివరించారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఈ సంవత్సరం 25 వేల 88 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించడం జరిగింది. అందుకు 72 కోట్ల 50 లక్షల రూపాయలను ప్రభుత్వం నెట్ వర్క్ ఆసుపత్రులకు చెల్లించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 391 మహిళా సంఘాలకు స్వంత భవనాలు నిర్మించేందుకు అనుమతి మంజూరు చేశామని ఈ ఏడాది ఒక లక్ష 50 వేల ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల పాటు చేపట్టిన "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో 4 వేల 290 పెండింగ్ ఫైళ్లను పరిష్కరించారని అన్ని గ్రామాలలో 15 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించామని చొప్పదండి మండలం కోనేరుపల్లి, రామడుగు మండలం వెలిచాల గ్రామాలు ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా గుర్తింపు పొందడం విశేషంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి సరిహద్దులను పకడ్బందీగా నిర్ణయిస్తున్నమని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జిల్లాలోని ఇల్లందకుంట, గన్నేరువరం తహసిల్దార్ కార్యాలయాలకు, హుజురాబాద్, తిమ్మాపూర్, గంగాధర సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు నూతన భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు అయ్యాయని ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆరుతడి పంటలు, కూరగాయల సాగు ప్రోత్సహిస్తున్నమని మంత్రి తెలిపారు.

## గిరిజనులకు రిజర్వేషన్లు పెంచిన ఘనత కేసీఆర్ దే

**మొదటి పేజీ తరువాయి....** గిరిజనులకు లబ్ధి చేకూరిందని, ఏటా 1100 మంది వైద్య వృత్తిలోకి వచ్చే అవకాశం కలిగిందని, ప్రతి నియోజకవర్గంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, 92 గురుకులాలు ఏర్పాటు చేశారన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి గిరిజనులకు రాజకీయ బలం ఇచ్చారని, కాంగ్రెస్ పాలనలో మూడేళ్లలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని, విద్యుత్ కోతలు, యూరియాపై యాప్ ఆంక్షలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. అన్నారం-సుందిళ్ల నుంచి నీటిని ఎత్తిపోయవచ్చని ఎన్డీఎస్ఏ చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోయాలి లేదా క్రాప్ హాలిడే ప్రకటించి ఎకరాకు రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత సురేష్ మాట్లాడుతూ ఉద్యమంలో తండాలు తిరిగి గిరిజనుల బాధలు తెలుసుకున్న కేసీఆర్ తండాలను పంచాయతీలుగా మార్చి ఆత్మగౌరవం కల్పించారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భారతి, సంతోష్, నాయకులు ఆకుల రమేష్, భాస్కర్ నాయక్, తేలు రాజు, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**మొదటి పేజీ తరువాయి..**పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె పాల్గొన్నారు.అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పై వివరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 78 సంవత్సరాలు పూర్తి చేసుకుని 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విచ్చేసిన అందరికీ స్వాగతం. 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నది. ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్లుప్తంగా మీ ముందు ఉంచుతున్నాను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చడం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన పనుల్లో ప్రజలను భాగస్వామ్యులు చేయడం జరగుతుందన్నారు.

## అన్ని రంగాల్లో జిల్లాను ఆదర్శంగా నిలుపుతాం

**మొదటి పేజీ తరువాయి....**కుటుంబానికి సంక్షేమా న్ని, ప్రతి ప్రాంతానికి అభివృద్ధిని చేరవే యడం మనందరి బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడి సెప్టెంబర్ 1 నాటికి 1000 రోజుల ప్రజాపాలనను పూర్తి చేసుకొని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం, మౌలిక వసతుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడం, విద్యా ఉద్యోగ అవకాశాలను విస్తరించడం, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలకు బాటలు వేయడం, భవిష్యత్తు తెలంగాణకు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించిందన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి చేకూర్చే పథకాల అమలుతో పాటు కొత్త చట్టాలు, కొత్త విధానాలు, కొత్త సంస్థలు, కీలక పరిపాలనా సంస్కరణలకు ప్రజా లి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజా పాలన అంటే కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితమైన పాలన కాదు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపే పాలన అని, పారదర్శకత, జవాబుదారీతనం, సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం అనే నాలుగు ప్రధాన స్తంభాలపై ప్రజా ప్రభుత్వం తన పాలనను కొనసాగిస్తోందన్నారు. రాష్ట్రాన్ని భవిష్యత్ తరాలకు మరింత బలమైన, అభివృద్ధి చెందిన, ఆర్థికంగా శక్తివంతమైన తెలంగాణగా తీర్చిదిద్దేందుకు 'తెలంగాణ రైజింగ్-2047' దార్శనిక పత్రాన్ని రూపొందించామన్నారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం ఈ విజన్ ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామీణ తెలంగాణను బలోపేతం చేస్తూనే పట్టణ ప్రాంతాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయడం ద్వారా సమతుల్య ప్రగతిని సాధించాలన్నది ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు. అభయహస్తం హామీలను దశలవారీగా అమలు చేయడంతో పాటు, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ × పథకాల ప్రయోజనాలు అందేలా, ప్రతి గ్రామం మరియు పట్టణం అభివృద్ధి చెందేలా ప్రజలకు చేరువైన పాలనను అందిస్తోందన్నారు. రైతులకు రైతు భరోసా, పంటలకు మద్దతు, మహిళలకు మహాలక్ష్మి, గృహజ్యోతి ద్వారా కుటుంబాలకు ఉపశమనం, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరు పేదలకు సొంతింటి కల, విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు, పేదలకు మెరుగైన వైద్య సేవలు, యువతకు ఉద్యోగాలు-నైపుణ్యాభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలతో ప్రజా ప్రభుత్వం సంక్షేమం-అభివృద్ధిని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తాందన్నారు.

## స్టేట్ లెవెల్ చెస్ ఛాంపియన్‌షిప్‌కు కెపిఎస్ విద్యార్థులు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ ,17 :** జగిత్యాలలోని ఇండోర్ స్టేడియంలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-17 చెస్ ఛాంపియన్‌షిప్‌లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ (కె పి ఎస్) విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ఈ పోటీల్లో వరుసగా ఐదు రౌండ్లలో విజయాలు సాధించి టాప్-5 విజేతలుగా నిలిచిన కె పి ఎస్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ చెస్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విగ్నేష్ -- 9వ తరగతి,శ్రీకీర్తన -- 10వ తరగతి, వేదశ్రీ -- 10వ తరగతిఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్, కె పి ఎస్ పి టి టీచర్స్, చెస్ కోచ్ మాస్టర్‌మైండ్ అజయ్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.చదువుతో పాటు క్రీడల్లోనూ కె పి ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని కరెస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## విశ్వకర్మ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (17):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, బర్దిపూర్, ములరాంపూర్, ఎర్దండి, కోమటికొండాపూర్, వర్షకొండ, డబ్బ, ఇబ్రహీంపట్నం, అమ్మకపేట్, కేశాపూర్, కోజన్ కొత్తూర్ ,ఎర్రపుర్ గ్రామాల్లో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.విశ్వకర్మ మహర్షి చిత్రపటాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ మహర్షి ఆశీస్సులతో కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, వృత్తి రంగాల్లో అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమాల్లో మాలేపు రమేష్, గాందరి శ్రీకాంత్, మాలేపు శంకర్, మాలేపు లక్ష్మణ్, నూనె సంతోష్, కోటగిరి వెంకటస్వామి, కోటగిరి అశోక్, నాంపల్లి వెంకటాద్రి, కోటగిరి రమేష్, మాలేపు శ్రీనివాస్, కోటగిరి స్వామి, బెజరపు శ్రీనివాస్,మాలేపు రాకేశ్, బెజరపు శ్రీకాంత్, నాంపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ (17):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో గురువారం భారత ప్రధాని నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదాన కుడలలో కేక్ కోసి వేడుకలు నిర్వహించారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు, మిఠాయిలు పంపిణీ చేసి ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాలేపు శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి,పొన్నం గణేష్, కల్లెడ నరేందర్,నేమురి సాయికుమార్, తోట రంజిత్,జనసేన మండల అధ్యక్షుడు రాధరపు ప్రభాకర్,కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం : సెప్టెంబర్ (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వచ్ఛహిత సేవా కార్యక్రమాలపై సమావేశాలు నిర్వహించారు.ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వరప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సీహెచ్ గణేష్, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్, విద్యుత్ ఉపకేంద్రంలో ఏఈ సతీష్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నవీన్ కుమార్ , మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ బండారి మధు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరీష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.మండలంలోని గోదూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, బర్దిపూర్, మూలరాంపూర్, ఎర్దండి, కోమటికొండాపూర్, వర్షకొండ, డబ్బా, అమ్మకపేట్, ఎర్రాపూర్, ఇబ్రహీంపట్నం, కేశాపూర్, కోజన్ కొత్తూరు గ్రామాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. వర్షకొండ, వేములకుర్తి, గోదూర్ రైతు వేదికల వద్ద ఏఈఓలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్ లు జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

**స్వచ్ఛహిత సేవపై అవగాహన...**

జెండా ఆవిష్కరణ అనంతరం స్వచ్ఛహిత సేవా కార్యక్రమాలపై అధికారులు, సిబ్బంది సమావేశాలు నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్త



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ (17):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పంటలను గురువారం వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్త పరిశీలించారు. టీఆర్‌వీకే శాస్త్రవేత్త డా. విజయ్ భాస్కర్, మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ వరి,మొక్కజొన్న, సోయాబీన్ తదితర పంటలను క్షేత్రాలను సందర్శించారు. వరి, మొక్కజొన్న, సోయాబీన్ పంటల పరిస్థితిని పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు.మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. పంటను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పురుగు ఉధృతిని గుర్తించి, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. సోయాబీన్ పంటలో పల్లాకు తెగులు నివారణ, పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.వరి సాగులో నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంట ఆరోగ్యంగా అభివృద్ధి చెందేందుకు తడపడం, ఆరబెట్టడం పద్ధతిని పాటించాలని సూచించారు. అవసరమైన సమయంలో మాత్రమే పొలానికి నీటిని అందించడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పరిశోధనా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న అధిక దిగుబడినిచ్చే వరి, ఇతర పంటల రకాలను రైతులు సాగు చేయాలని శాస్త్రవేత్త డా. విజయ్ భాస్కర్ సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్, సాగర్, రైతులు సొల్లు ముత్యం రెడ్డి, గుజ్జుల రమేష్, తీగల సత్యం, పిట్టల వంశీ, పడాల రాజేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అసత్య పోస్టులపై చర్యలు తీసుకోవాలి

**- రాహుల్, ప్రియాంక గాంధీలపై అభ్యంతరకర పోస్టులు**

**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐకి ఫిర్యాదు**




**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (17) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల పై సోషల్ మీడియా వేదికగా అసత్య, అభ్యంతరకర పోస్టులు చేస్తున్న ఫేస్‌బుక్ ఖాతాలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పోస్టులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు ఇబ్రహీంపట్నం ఎస్ ఐ నవీన్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియాను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా అసత్య సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదన్నారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర వ్యక్తులపై పోస్టులు చేసే ముందు వాటి వాస్తవాలను నిర్ధారించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను లక్ష్యంగా చేసుకుని అసత్య, అభ్యంతరకర పోస్టులు చేస్తున్నట్లు పేర్కొన్న సోషల్ మీడియా ఖాతాలను పోలీసులు పరిశీలించాలని కోరారు. ఆయా పోస్టుల వాస్తవికత, వాటి వెనుక ఉన్న వ్యక్తులు, నిబంధనల ఉల్లంఘన వంటి అంశాలపై విచారణ చేపట్టి, చట్టాన్ని ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.ఈకార్యక్రమంలో ఎస్సి సెల్ మండల అధ్యక్షులు దుదిగాం గంగాధర్ ,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కాశీరెడ్డి బస్సర్ రెడ్డి,సర్పంచ్ తోట రమేష్, సర్పంచ్ ఫోరం మండల ఉపధ్యక్షుడు తరి రామనుజం, నాయకులు గద్దం శంకర్ రెడ్డి,క్యాతం తిరుపతి రెడ్డి, తలరి ఆనంద్,సింగని మారుతి,గుడ భూమరెడ్డి,వాల్గోట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 17 :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో గురువారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వసంత తిరుమల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ టి. అరుణ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ

### - గణేష్ మండపాల వద్ద భక్తుల ప్రత్యేక పూజలు





**చురకలు విలేకరి ఇబ్రహీం పట్నం, సెప్టెంబర్ (17):** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపూర్, తిమ్మపూర్ తండ, యామాపూర్, ఫకిర్ కోండాపూర్, వేములకుర్తి, బర్దిపూర్, ములరాంపూర్, ఎర్దండి, కోమట కోండాపూర్, వర్షకోండ,డబ్బ, ఎర్రపూర్, ఇబ్రహింపట్నం, అమ్మకపేట్, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామాల్లో ఏర్పా టు చేసిన గణేష్ మండపాల వద్ద గురువారం భక్తుల ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు మండపాలకు చేరుకుని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి, పుష్పాలతో స్వామివారిని అలంకరించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం గణేష్ మండపాల వద్ద భక్తుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు, మహిళలు, చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. మండపాల వద్ద భక్తులతో సందడి నెలకొంది.గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు సామూహిక భక్తి వాతావరణంలో కొనసాగుతున్నాయి.ఈకార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ లో విశ్వకర్మ జయంతి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యం లో శ్రీ విశ్వ కర్మ భగవాన్ జయంతి వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వీట్స్,పండ్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షు లు. సంకోజు తిరుమలచారి, ప్రధాన కార్యదర్శి రామగిరి నందయ్య, సంఘం నాయకు లు సుద్దాల రమేష్, సుద్దాల సంతోష్, తోగిటి ప్రభాకర్, బ్రహ్మండ్లపెల్లి సతీష్,కిషన్, అరుణ్,వడకపురం తిరుపతి, నందయ్య,బొందుగుల సత్తయ్య, జగదీష్, సంకోజు ఈశ్వర్ పాల్గొన్నారు.

# ధర్మపురిలో భాగవత రసామృతం

### గోదావరి తీరాన పురాణ వైభవం



దక్షిణ కాశీగా, పుణ్య గోదావరీ తీర విరాజిత క్షేత్రంగా వినుతికెక్కిన ధర్మపురి క్షేత్రంలో భాద్రపద శుక్ల పక్ష పవిత్ర వేళల్లో భాగవత సప్తాహ శ్రవణ మహోత్సవాలు శ్రీరామలింగేశ్వరాలయ ప్రాంగణాన శాస్త్రోక్తంగా నేటి నుండి ఆరంభం కానున్నాయి. దేవస్థాన యాజమాన్యం, స్థానిక శారదా మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో త్రిభాషా పండితోత్తములు కశోజ్జల నీలకంఠశర్మ పౌరాణిక వాచస్పత్యంలో వారం రోజుల పాటు నిర్విఘ్నంగా సాగే ఈ అమృతధార, తెలంగాణ గడ్డపై శతాబ్దాలుగా వెల్లివిరుస్తున్న వైదిక, పౌరాణిక విద్యావైభవానికి సజీవ నిదర్శనమై భాసిల్లుతోంది. ప్రాచీన భారతదేశంలో నైమిశారణ్య తీర్థాన శౌనకాది మహామునుల సమక్షంలో సూత పౌరాణికుడు అష్టాదశ పురాణ రసామృతాన్ని వర్షించిన దివ్య ఘట్టాన్ని, నేడు ధర్మపురి క్షేత్రం తన గర్భగుడి ముంగిట పునరావిష్కరిస్తోంది. లౌకిక సంసార చక్రభ్రమణంలో చిక్కుకుని అలమటించే జీవుడికి ఆత్మతత్త్వ వికాసాన్ని, భక్తి ముక్తిదాయకమైన శాంతిని ప్రసాదించడమే పురాణ శ్రవణ లక్ష్యమనే ఆర్యోక్తిని ఈ సప్తాహం ఆచరణాత్మకంగా చాటుతోంది.సప్తదినాల భాగవత శ్రవణ సంప్రదాయానికి ఆద్యుడు, ఆదర్శ ప్రాయుడు పరీక్షిన్మహారాజు. శమీక మహర్షి పుత్రుడైన శృంగి శాపవశాన ఏడు దినములలో తక్షక దంశనం వల్ల మృత్యువు తప్పదని తెలిసిన మరుక్షణమే, పరీక్షిత్తు సమస్త రాజభోగాలను తృణప్రాయంగా త్యజించ మోక్షార్థియై సిద్ధం కాగా, సర్వజ్ఞుడైన వ్యాసపుత్రుడు శ్రీశుక మహర్షి, ఆ జీవాత్మకు జన్మరాహిత్యాన్ని ప్రసాదించే దివ్య ఔషధంగా ద్వాదశ స్కంధములు, 335 అధ్యాయాలు, 18,000 శ్లోకాలతో పరిఢవిల్లే శ్రీమద్భాగవత పురాణాన్ని ఏడు పగళ్లు, ఏడు రాత్రులు నిర్విరామంగా ఉపదేశించాడు. లోకంలో భౌతిక దేహానికి మృత్యువు అనివార్యమైనప్పటికీ, ఆత్మ అమరమైనదనే నిత్యానుసంధానాన్ని ఆ మహారాజు అనుభూతి చెంది మోక్షపదాన్ని అధిరోహించాడు. అదే సప్తాహ విధానం యుగయుగాలకూ విస్తరించి, ఆర్తత్రాణపరాయణులైన భక్తులకు భవరోగనివారిణిగా నిలిచింది."సర్వవేదాంతసారం హి శ్రీభాగవతమిష్యతే । తద్రసామృతతృప్తస్య నాన్యత్ర స్యాద్రతిః క్వచిత్ ॥" అన్న వ్యాస వచనాన్ని, భక్తికవితా సుధాకరుడు బమ్మెర పోతనామాత్యుడు తన తెలుగు భాగవతంలో 'పలికెడిది భాగవతమట, పలికించెడువాడు రామభద్రుండట' అంటూ భక్తిపారవశ్యంతో తేటతెనుగు పద్యమై తెలుగువారి హృదయాల్లో శాశ్వతంగా నిలిపాడు. అటువంటి వేదాంత రసాలంకృతమైన గ్రంథాన్ని శ్రవణం చేయడం ధర్మపురి క్షేత్రవాసులకు నిత్యసహజమైన జీవనశైలి.చారిత్రక పరిణామక్రమంలో ధర్మపురి వైదిక సంస్కృతికి, విశిష్ట విద్యాపీఠాలకు అగ్రాసనమై నిలిచింది. ఇక్కడి శ్రీనృసింహ పీఠ ప్రథమ పాలకులు రొట్టె వాసుదేవ దీక్షితులు సుమారు ఐదు శతాబ్దాల పూర్వమే అనగా పదిహేనవ శతాబ్దపు చివరి దశకంలోనే, గోదావరీ సైకత తీరాన భాగవత సప్తాహ ప్రవచన యజ్ఞాలను శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు స్థానిక మౌఖిక ఆధారాలు, పీఠ సంప్రదాయాలు ఘోషిస్తున్నాయి. ఆ మహానుభావుని అడుగుజాడల్లో రొట్టె విశ్వనాథ సోమయాజులు, నరహరి దీక్షితులు, సదాశివశాస్త్రి, అఖండ వేదవేదాంగ విద్వాంసుడు, బాలసరస్వతి బిరుదాంకితుడైన సంగనభట్ల రాజేశ్వరుడు, సంగనభట్ల నరహరిశాస్త్రి తదితరులు తమ పాండిత్య గరిమతో, వ్యాఖ్యాన కౌశలంతో పురాణ ప్రవచనాన్ని కేవలం శ్రవణానందంగానే కాక ధర్మబోధనా యజ్ఞంగా నడిపించారు.ఆ పిమ్మట రావులపెల్లి సాంబశాస్త్రి, అలువాల వేంకటేశశాస్త్రి, తాడూరి బాలకృష్ణశాస్త్రి, పణతుల కృష్ణశాస్త్రి, రొట్టె చంద్రశేఖరశాస్త్రి, సంగనభట్ల మాణిక్యశాస్త్రి, కాకెర్ల లక్ష్మీకాంతశాస్త్రి, ధర్మపురి క్షేత్ర మహాత్మ్య గ్రంథ పరిష్కర్తగా ఖ్యాతిగాంచిన కశోజ్జల సదాశివశాస్త్రి, కాకెర్ల లక్ష్మీనరహరిశాస్త్రి, దేవళ్ళ రామకృష్ణశాస్త్రి, నారంభట్ల పెద్ద వెంకటేశశాస్త్రి, వెల్మకన్నె హన్మాన్‌శర్మ, ఉస్మానియా విశ్వవిద్యాలయ విశ్రాంత రీడర్ డాక్టర్ కొరిడె రాజన్నశాస్త్రి, కాకెర్ల కృష్ణశాస్త్రి, కాకెర్ల దత్తాత్రేయశర్మ, గురుపీఠ వంశపారంపర్య ప్రవచకులు రొట్టె విశ్వనాథశాస్త్రి, సంస్కృతాంధ్ర పండితులు గుండి సీతారామశాస్త్రి, నారంభట్ల వేంకటేశశర్మ వంటి మహామహులు నిస్వార్థ విద్యాదానంతో ధర్మపురిని పౌరాణిక రాజధానిగా నిలబెట్టారు.ఈ క్షేత్ర పౌరాణిక వైభవ శిఖరాగ్రాన ధ్రువతారగా వెలుగొందిన అసాధారణ ప్రజ్ఞామూర్తి 'అపర వేదవ్యాస' గుండి రాజన్నశాస్త్రి. ఆయన తన నివాస ప్రాంగణాన్ని ఒక విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్ది, భాగవతంతోపాటు సమస్త అష్టాదశ పురాణాలను నిరంతరాయంగా ప్రవచించేవారు. ఆయన అమృతవాక్కులను ఆలకించేందుకు భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, ఆంధ్ర మహాభారత విమర్శనాచార్యులు దివాకర్ల వెంకటావధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు తెన్నేటి విశ్వనాథం వంటి మహోన్నత వ్యక్తులు ధర్మపురి వీధుల్లో పాదచారులై విచ్చేసి ప్రవచన వేదిక ఎదుట వినయపూర్వకంగా ఆసీనులయ్యేవారని చరిత్ర పుటలు నిరూపిస్తున్నాయి. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ తన ప్రఖ్యాత నవల 'మ్రోయు తుమ్మెద'లో గుండి రాజన్నశాస్త్రి అగాధ పాండిత్యాన్ని, వాగ్విభూతిని అత్యున్నతంగా ప్రస్తావించడం ధర్మపురి పౌరాణిక వైభవానికి సాహితీ జగత్తు సమర్పించిన మహోన్నత నీరాజనం.ఆ మహోజ్జ్వల వారసత్వాన్ని అందిపుచ్చుకుని నేటి ఆధునిక కాలంలోనూ శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు, పురాణ వాచస్పతి బిరుదాంకితులు బాచంపెల్లి సంతోష్‌కుమారశర్మ, కొరిడె నరహరి శర్మ, విశ్వనాథశర్మ, పాలెపు భారత్‌శర్మ, కశోజ్జల నీలకంఠశర్మ, కాకిరి అమర్‌శర్మ, పాలెపు చంద్రశేఖరశర్మ, కాకెర్ల రాఘవశర్మ తదితర విద్వాంసులు దేశవిదేశాలలో భారతీయ సనాతన ధర్మాన్ని, పురాణ వాఙ్మయాన్ని నలుదిక్కులా వ్యాప్తి చేస్తున్నారు. విద్యాగర్వం దరిచేరనీయక, విజ్ఞానాన్ని లోకకల్యాణార్థం పంచే యజ్ఞంగా భావించడమే ధర్మపురి పండితుల స్వాభావిక లక్షణం.యాంత్రికమైన ఆధునిక జీవనశైలిలో మానసిక ప్రశాంతత లోపించి, అంతరంగ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న మానవాళికి భాగవత శ్రవణం ఒక మహత్తర శాంతిధామం. గోదావరి అలల సవ్వడుల మధ్య, శ్రీరామలింగేశ్వరుని సన్నిధానంలో ప్రారంభమైన ఈ ఏడు రోజుల సప్తదిన భాగవత ప్రవచన మహాయజ్ఞం భక్తులకు కర్మక్షయాన్ని, చిత్తశుద్ధిని చేకూర్చి, మహోన్నత ఆధ్యాత్మిక అనుభూతిని కలుగజేస్తుందనడంలో ఏమాత్రం సందేహం లేదు.

-రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

# వినాయక మండపంలో డిఈ ప్రత్యేక పూజలు



**జగిత్యాల, చురకలు :** జిల్లా మెట్‌పల్లి సబ్ డివిజన్ కార్యాలయంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం ఉదయం విధ్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మెట్ పల్లి డివిజన్ ఇంజనీర్ గౌతమ్ మధుసూదన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య గణనాథుడికి పూజా కార్యక్రమాలను నిర్వహించి, స్వామివారికి పుష్పాలు, నైవేద్యాలు సమర్పించారు. కార్యాలయ సిబ్బంది, అధికారులు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అందరికీ శక్తిని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా సబ్ డివిజన్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ప్రత్యేక పూజల్లో పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు. అనంతరం డివిజన్ ఇంజనీర్ గౌతమ్ మధుసూదన్, ఆయన సతీమణిని సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. వినాయక చవితి సందర్భంగా కార్యాలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ స్రవంతి సిబ్బంది హరిప్రసాద్, లక్ష్మణ్, సురేష్, శ్యామ్, రవీందర్, స్వామి, సాంబమూర్తి, రమేష్, రంజిత్, వెంకటేష్, శ్రీనివాస్, సుదర్శన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలి

**-కర్రే శ్రీధర్ రెడ్డి**



**చురకలు విలేఖరి,హుజురాబాద్, సెప్టెంబర్, 17 :** హుజురాబాద్ పట్టణ శివారు లో గల మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాల వీణవంక, ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గత కొన్ని రోజుల నుండి ప్రిన్సిపల్ అందులో పని చేసే కొంతమంది సిబ్బంది అందులో చదువుకునే విద్యార్థుల తల్లి తండ్రుల వ్యక్తిగత విషయాలను తోటి విద్యార్థుల ముందు దూర్భషా ఆడినట్టుగా మాట్లాడుతూ తోటి విద్యార్థుల ముందు అవహేళన చేస్తున్నారు.అది భరించలేక కొంతమంది విద్యార్థులు పాఠశాల నుండి పారిపోవడం కూడా జరిగింది. కొంతమంది రోడ్డుపై నిరసన చేయడం కూడా జరిగింది.అలా నిరసన వ్యక్తం చేసిన కొంతమంది విద్యార్థులను ప్రిన్సిపాల్ హాస్టల్లో మళ్ళీ ఇంటర్ ప్రవేశం లేకుండా విద్యార్థులను వేధింపులకు గురి చేశారు. ఇప్పటికి కూడా కొంతమంది విద్యార్థులు ఆ వసతి గృహం నుండి వెళ్లి వేరే పాఠశాలల్లో చదువుకుంటున్నారు. కొంతమంది విద్యార్థులు చదువునే మానేశారు.గతం లో కూడా పేద విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల చులకన భావం,వాళ్ళతో కాళ్ళు మొక్కించుకునేలా చేసుకోడం,విద్యార్థుల సమస్యలు పట్టించుకోకపోవడం, కనీస వసతులు బాత్రూమ్ టాయిలెట్స్ సరిగా లేక పిల్లలు బయటకి వెళ్ళడం జరుగుతుంది.నిన్న మొన్న విద్యార్థులు పారిపోవడం,రాత్రుళ్ళు బయట తిరగటం పోలీస్ వాళ్ళకి దొరకడం, తరచు విద్యార్థులను ఇంటికి పంపించడం స్టాఫ్ నర్స్ ఏ విద్యార్థిని పట్టుకుని ముట్టుకుని గాయాలను చూసింది లేదు అవి పెద్దగా మరినాక ఇంటికి పంపడం.ఈ మధ్యలో కూడా 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఒక 7 వ తరగతి చదువుతున్న విద్యార్థిని క్రమశిక్షణ విషయం లో మందలించగా సదరు విద్యార్థి పాఠశాల బయటికి వచ్చి ఒక పేరెంట్ దగ్గర ఫోన్ తీసుకుని తన తండ్రికి సమాచారం ఇవ్వడం, తండ్రి వచ్చి సుమారు సాయంత్రం 5 గంటల ప్రాంతం లో విద్యార్థులు అందరూ చూస్తుండగా 9వ తరగతి విద్యార్థిని కొట్టడం జరిగింది. విద్యార్థి మెడ చుట్టూ తీవ్ర గాయాలు అవడం జరిగింది. ఆ సమయం లో పాఠశాల లో ప్రిన్సిపాల్ లేకపోవడం, వార్డెన్ మరియు స్టాఫ్ నర్స్ పట్టించు కోకపోవడం గమనార్హం.పిల్లలు గుమిగూడిన తర్వాత సిబ్బంది బయటికి రావడం విద్యార్థిని హాస్పిటల్ తీసుకోవడం జరిగింది.సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన నా జరిగిందని, లక్షల జీతాలు తీసుకుంటూ విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తున్నట్టుగా ఈ సంఘటన కనబడుతుంది. ఇది ఇలాగే వదిలేస్తే రేపు ఇంకేదైనా పెద్ద సంఘటన జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఇంత జరుగుతున్నా కూడా తీఎశీ ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటితో విద్యార్థిని సముదాయించి, మిగతా విద్యార్థుల్ని విషయం బయటకి వెళ్లకూడదని అక్కడ సిబ్బంది బెదిరించినట్టు సమాచారం. ఇప్పటికైనా ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తారని హెచ్చరించారు.

# ఈ నెల 27న బీసీ ఎస్సీ ఎస్టీ, మై నార్టీ బహిరంగ పంచాయితీ సభ

**'మన వంతు - మన కులాల వాటా, సామాజిక న్యాయం, రాజ్యాధికారమే లక్ష్యం'**

**-హాజరుకానున్న విద్యావేత్తలు, వివిధ సంఘాల నాయకులు**

**కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపు**




**చురకలు ప్రతినిధి,హనుమకొండ సెప్టెంబర్ 17 :** ఈ నెల 27వ తేదీ (ఆదివారం) ఉదయం 11:30 గంటలకు హన్మకొండ హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ హాల్ నందు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బహిరంగ పంచాయితీ సభ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. గురువారం రోజున హన్మకొండ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

**సభ ప్రధాన ఉద్దేశం**

"మన వంతు-మన కులాల వాటా, సామాజిక న్యాయం,రాజ్యాధికారమే లక్ష్యం" అనే నినాదంతో ఈ సభను నిర్వహిస్తున్నామని, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మేధావులు, విద్యార్థులు, మహిళలు, అన్ని బీసీ కుల సంఘాల నాయకులు, ప్రజాతంత్రవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**ముఖ్య అతిథులుగా**

ఈ బహిరంగ సభకు జాక్ (జేఏసీ) రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్, తెలంగాణ విశ్రాంత జడ్జి ఈశ్వరయ్య, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజ్ లతో పాటు పలువురు రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.ఈ విలేకరుల సమావేశంలో కాటే పగడాల ఏసుబాబు (బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ), డా. చందా మల్లేశం (వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ ఎస్టీ ఎస్సీ జేఏసీ ఛైర్మన్, రిటైర్డ్ ప్రొఫెసర్), బండి పుల్లయ్య (సలహాదారు, మాజీ ఎమ్మెల్యే), పంగిల సాయిబాబు (కార్యదర్శి), మేకల సమ్మయ్య (కో-ఆర్డినేటర్)లతో పాటు ప్రముఖ నాయకులు పైదం రవి, గంగారపు ఎల్లస్వామి, నాగరాజు, రాజేందర్, నెమిలకొండ రమేష్ నాయక్, మాధాసి కలహస్తినాథ్, కొల రమేష్ గౌడ్, బాబ్జీ నాగరాజు, హరిదాస్ శ్రీ-సురేష్, ఉమేష్ బాబు, విష్ణువర్ధన్ రాజు, అనిల్, ముద్దసాని తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో

# ఘనంగా 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం'

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 17 :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, సీపీవో కార్యాలయంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం ప్రజాస్వామిక భారత సమాఖ్యలో అంతర్భాగమైన చారిత్రక సందర్భాన్ని స్మరించుకుంటూ



ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం, చట్టబద్ధ పాలన, సమాజ శాంతిభద్రతల పరిరక్షణే పోలీసు వ్యవస్థ ప్రథమ కర్తవ్యమని అన్నారు. పౌరులందరికీ సత్వర న్యాయం అందించేందుకు, పారదర్శకతతో కూడిన పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో అదనపు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, కమిషనరేట్ పరిపాలనా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 17 :** నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ అప్పాల కావ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అప్పాల.గణేష్ చక్రవర్తి అధ్యక్షతన ఈ కార్యక్రమంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి,మహాత్మా గాంధీ,డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతంతో పాటు తెలంగాణ గేయాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకుని పారదర్శకమైన, సంక్షేమంతో కూడిన సమర్థవంతమైన పాలన అందించడమే ప్రజాపాలన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పిస్తూ, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు చేరేలా కృషి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కుచాడి.శ్రీహరి రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**- మున్సిపల్ వైస్ ఛైర్మన్**




**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 17 :** జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జన ఉత్సవాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు మున్సిపల్ వైస్ ఛైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి తెలిపారు. బుధవారం సాయంత్రం నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వినాయక ఉత్సవాలు, నిమజ్జన శోభాయాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్ శాఖ తరఫున అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన మార్గాలు, పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు మున్సిపల్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# తహసిల్దార్‌ను సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 17 :** ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దివ్య జ్యోతిని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూది రాజేందర్ గురువారం శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు చేకూరి రాజేశం సాహెబ్ బండారి బాల్రెడ్డి,మేడిపల్లి రవీందర్ రాములు రాజు సురేందర్ ముద్దుల పద్మా రెడ్డి రాజేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ జిల్లా లెవెల్ మానటరింగ్ కమిటీ మెంబర్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 17 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సోషల్ మీడియా ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అంబేద్కర్ నగర్ అధ్యక్షులు బీపేట రాజ్‌కుమార్ ఎస్సీ ఎస్టీ జిల్లా లెవెల్ మానటరింగ్ కమిటీ మెంబర్గా నియమితులైన సందర్భంగా బీపేట రాజకుమార్ను బొప్పాపూర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పొన్నల తిరుపతిరెడ్డి గురువారం పూలమాలవేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేపూరి రాజేశం సాహెబ్, బండారి బాల్రెడ్డి,రాములు శంకర్ ఎడ్ల రాజ్‌కుమార్ గంట ఆంజనేయులు గౌడ్ కదిరే శ్రీనివాస్ గౌడ్, వడ్నాల వెంకటేష్ తదితరులు పాల్గొని అభినందించారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**-బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు**



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 17 :** వీణవంక మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బత్తిని నరేష్ గౌడ్ మాట్లాడుతూ... హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన సెప్టెంబర్ 17 చారిత్రక దినమని, తెలంగాణ వీరుల త్యాగాలు, పోరాటాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పోరాట యోధులకు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి సీహెచ్ నరసింహరాజు,రామిడి ఆదిరెడ్డి, పెద్ది మల్లారెడ్డి,ముత్యాల రవీందర్,గౌడుగు వినోద్, ప్రధాన కార్యదర్శులు ఉడుత కుమార్,కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి,కొలిపాక శ్రీనివాస్, నల్లగొండ రాజారాం,అప్పని కొమురయ్య, మారం తిరుపతిరెడ్డి, అమృత ప్రభాకర్ ,కంకల సంతోష్, దాసారపు అశోక్, మోటం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 17 :** వీణవంక మండల కేంద్రంలో స్థానిక స్వర్ణకారుల ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణకారులు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో తమ కులవృత్తులు మరింత అభివృద్ధి చెందాలని, స్వర్ణకారులందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సంప్రదాయ వృత్తులను కాపాడుకుంటూ యువతకు వృత్తి నైపుణ్యాన్ని అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక స్వర్ణకారులు సురోజు ప్రకాష్,శంకరాచారి,ఆదిమూర్తి,వెంకన్న,శ్రీనివాస్, సదానందాచారి,చందు,రవీందర్,రంజిత్,శ్రీమాన్,శ్యామ్,వేణు,రాఘవ, సంతోష్, ప్రమోద్, అజయ్, నిఖిల్, భాస్కర్ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**-రెపరెపలాడిన జాతీయ జెండాలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 17 :** తెలంగాణ విమోచన దినోత్సవం ఎల్లారెడ్డిపేట మండలంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండలంలో ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు జాతీయ జెండాలను తమ తమ కార్యాలయముల ఎదుట ఎగురవేశారు. దీంతో జాతీయ జెండాలు రెపరెపలాడాయి,తహసీల్దార్‌కార్యాలయం ఎదుట తహసిల్దార్ దివ్య జ్యోతి, ఎంపీడీవో కార్యాలయం పైన ఎంపీడీవో సత్తయ్య,ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచు ఎనుగందుల నరసింహులు, ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఎదుట సిఐ ఓ వెంకటేష్,సింగిల్ విండో కార్యాలయంపైన సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిది రాజేందర్,బిజెపి కార్యాలయం ఎదుట బిజెపి మండలశాఖ అధ్యక్షులు రేపాక రామచంద్రా రెడ్డి,రాచర్ల బొప్పాపూర్ మార్కెట్ యార్డులో కమిటీ చైర్మన్ సబేరా బేగం,నారాయణపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ దొమ్మాటి నరసయ్య, గొల్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట స్థానిక సర్పంచి కొండ రమేష్ గౌడు, అక్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ మాదాసు స్రవంతి బాబులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో వేణు,ఆర్ఐ సాహితి,ఆఫీస్ సిబ్బందివైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి,ఎస్సీ ఎస్టీ జిల్లా మానటరింగ్ కమిటీ మెంబర్ బీపేట రాజ్‌కుమార్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ కే సాహెబ్.సీనియర్ నాయకులు చేపూరి రాజేశం గుప్తా బండారి బాల్ రెడ్డినంది కిషన్ వంగ శ్రీకాంత్ రెడ్డిటౌన్ అధ్యక్షులు చెన్ని బాబు సీనియర్ కార్యకర్త కంచర్ల రాజు.మాజీ సర్పంచ్ శ్రీను ఎడ్ల రాజ్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మేడిపల్లి రవి పొన్నాల తిరుపతిరెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్ గంట అంజయ్య.అందే సతీష్ సాదిక్ హిమం.రాజేందర్ రెడ్డి.ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉడుగుల సురేందర్. షకీల్. రేసు శంకర్.గుర్రపు రాములు ఏర్పుల శ్రీనివాస్.మద్దుల పద్మా రెడ్డి. కార్యదర్శి కృష్ణ,ఉప సర్పంచ్ బంధారపు బాల్ రెడ్డి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తో బీజేపీ చీకటి ఒప్పందం

**-గణేష్ నిమజ్జనానికి నీటి విడుదలతో పాటు అన్ని ఏర్పాట్లు జరుగుతుంటే బీజేపీ బీఆర్ఎస్ నీటి విడుదలపై వివాదం చేయాలని చూస్తుంది**

**-సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 17 :** బీఆర్ఎస్ నేతల మరియు కేసీఆర్ కుటుంబ భూదాహాన్ని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి బయటపెడుతే కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ దాన్ని వక్రీకరించి మాట్లాడడమేంటని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై అసెంబ్లీలో తీర్మానం చేసి సీబీఐ విచారణకు పంపిస్తే సంవత్సరమైనా విచారణ ఎందుకు ముందుకు జరుగుతలేదు బిఆర్ఎస్ తో సెట్టింగ్ వల్లేనా ముందు దీనికి సమాధానం చెప్పాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. స్మార్ట్ సిటీ పనుల అవకతవకలపై ఆనాడు కాంగ్రెస్ పార్టీగా మేము ఎంత మొత్తుకున్నా ఎంపీగా ఒక్కనాడన్న బండి సంజయ్ స్పందించలేదు ఆనాటి నుండి బీఆర్ఎస్ తో ఉన్న సెట్టింగ్ వల్లనే కదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధికి నిధులు మొత్తం మేమే తీసుకొస్తున్నామని బీజేపీ నేతలు కొబ్బరి కాయలు కొట్టి ప్రచారం చేసుకుంటున్నారని రాష్ట్రప్రభుత్వ వాటా విషయంలో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించారని మున్సిపల్ జనరల్ ఫండ్ తో పాటు అన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినట్టు బీజేపీ నాయకులు భ్రమలు కల్పిస్తున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారు. గణేష్ నిమజ్జన ఏర్పాట్ల విషయంలో నిమజ్జనానికి నీటి విడుదల విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో మాట్లాడారని నీళ్ల వదలేరేమో బీఆర్ఎస్,బీజేపీ నాయకులు వివాదం చేయాలని చూడడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పోరేటర్లు పర్వతం మల్లేశం,జగన్ రెడ్డి,నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కల్వల రాంచంద్రం,దన్న సింగ్, మహాలక్ష్మి, ఆస్తపురం తిరుమల,రాజ్‌కుమార్, మాసుం ఖాన్,అంజయ్య, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, సెప్టెంబర్ 17 :** విశ్వకర్మ భగవానుడి ఆరాధనతో కరీంనగర్‌లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కులబంధువులు, నాయకులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ పురోహితులు శ్రీ కొత్తపెల్లి బ్రహ్మచారి ఆధ్వర్యంలో యజ్ఞం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు చేసి, యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు సృష్టికర్తగా పూజలందుకుంటున్నారని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో విశ్వబ్రాహ్మణుల పాత్ర విశిష్టమైనదని అన్నారు. వడ్రంగం, కమ్మరం, కంచరం, శిల్పం, స్వర్ణకార వృత్తుల ద్వారా తరతరాలుగా సమాజానికి సేవలందిస్తున్న విశ్వబ్రాహ్మణుల వృత్తి నైపుణ్యాలను కొనియాడారు. ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్వో స్వామి, డీడీ బీసీడబ్ల్యూ అనిల్ ప్రకాష్ డీడబ్ల్యూఓ సరస్వతి, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, విశ్వబ్రాహ్మణ నాయకులు శ్రీరామోజు రవీంద్ర చారి, చెల్లోజు రాజు,



శ్రీమంతుల సదాశివం, తిప్పారపు శ్రీనివాస్, గాలిపెల్లి శంకరయ్య, నాంపల్లి శ్రీనివాస్, మియాపురం రవీంద్ర చారి, కాయితోజు బ్రహ్మచారి, కట్ట జగన్, శ్రీధర్ రాజు, శ్రీరామోజు భగవాన్, గోగులకొండ శ్రీనివాస్, తోమిటి సదానందం, కడార్ల శివప్రసాద్, కట్ట జగన్, కనపర్తి దివాకర్, కడార్ల చంద్రశేఖర్, సామనపల్లి లక్ష్మీ శంకరాచారి, గోగులకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

## -ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

## విశ్వకర్మ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 17 :** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవ వేడుకలు,విశ్వకర్మ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించారు. కరీంనగర్లో జరిగిన వేడుకలకు బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం రజాకారుల రాక్షస పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన చారిత్రక దినం సెప్టెంబర్ 17 అని ఆయన గుర్తుచేశారు. ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితంగానే విముక్తి సాధ్యమైందని, నాటి పోరాటయోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్న, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. రజాకర్ వారసుల పార్టీ కి భయపడే కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని ఆయన ఆరోపించారు.

**ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవ వేడుకలు..**

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మేయర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీ మహాశక్తి దేవాలయంలో ఆయుష్మ హోమం,గణపతి హోమం ప్రత్యేక పూజలు జరిగాయి.ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం అంకితభావం తో పనిచేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి,దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలుస్తోందని కొనియాడారు.

**బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు...**

బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యం లో గురువారం రోజున కరీంనగర్లో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయిని మల్లేశం విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు.శ్రామిక లోకానికి ఆరాధ్య దైవమైన భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా దేశంలోని సమస్త కార్మిక లోకానికి, చేతివృత్తిదారులకు శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.. దేశ నిర్మాణంలో శిల్పులు, చేతివృత్తి నిపుణుల పాత్ర ఎనలేనిదన్నారు. ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి అడిచర్ల రాజు మాట్లాడుతూ సమాజానికి విశ్వకర్మలు దిక్సూచిగా ఉన్నారని, విశ్వకర్మలు లేని సృష్టి లేదన్నారు.ఈ వేడుకల్లో మేయర్ కోలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు,పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, బండారి వేణు,ఎన్నం ప్రకాష్,కర్రే అనిల్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మోతే గంగారెడ్డి,ఆడిచర్ల రాజు, పుప్పాల రఘు,కనుమల్ల గణపతి, కటకంలోకేష్, దురిశెట్టి సంపత్,జానపట్ల స్వామి , కోలా అశోక్, వైద రామానుజమ్, కడార్ల రతన్, గర్దాస్ సతీష్, గుంజేటి శివకుమార్, గాజుల సప్న, సుధాకర్ పటేల్, వాసు, కైలాస నవీన్, కందుల వెంకటేష్ వెంగళ రవిగోపాల్, కొమ్ము మధుకర్, దయ్యాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజ



**చురకలు విలేకరి,జగిత్యాల,సెప్టెంబర్ 17 :** జిల్లా రెడ్డి జన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రెడ్డి మహిళలు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పెర వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా,మహిళలు సామూహికంగా కుంకుమ పూజలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు నాగిరెడ్డి రజిత, సహాయ కార్యదర్శులు వెలమ నవీన్ రెడ్డి, ఐలేని ప్రియాంక, సభ్యులు ఎడమల రాంరెడ్డి, పడిగెల స్వామిరెడ్డి, కళ్లెం కిషోర్ రెడ్డి, ఐలేని కృష్ణారెడ్డి, సూర జగన్ రెడ్డి, ముత్యాల రామ్ రెడ్డి, మేడిపల్లి పుష్ప, బద్దం వెంకటరమణ దేవి,సామ మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ తాటిపర్తి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



**చురకలు విలేకరి,జగిత్యాల,సెప్టెంబర్ 17 :** డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను అవమానించేలా వ్యవహరించిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీసీసీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు,16వ వార్డు కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.అంబేద్కర్‌ను అవమానిస్తే సహించేది లేదని,హమారా ప్రసాద్‌పై దేశద్రోహం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని అన్నారు.అంబేద్కర్ ఆశయాల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగు తుందన్నారు.నేడు కల్పిత నాయకులు అంబేద్కర్ అనే పుస్తకాన్ని రిలీజ్ చేస్తానని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని, ఆ పుస్తకాన్ని ప్రింట్ చేసిన ప్రింటింగ్ ప్రెస్‌పై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

# రాగి తీగల దొంగల ముఠా అరెస్ట్



**చురుకలు విలేకరి,మల్యాల సెప్టెంబర్ 17 :** గత కొన్ని నెలలుగా మల్యాల మండలంతో పాటు జగిత్యాల జిల్లాలో పలు మండలాల్లో రైతుల వ్యవసాయ పొలాల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పగులగొట్టి అందులోని రాగి తీగలను దొంగలిస్తున్న ముఠాను మల్యాల పోలీసులు ఈరోజు పట్టుకున్నారు.నలుగురు వ్యక్తులు కలిసి ఒక దొంగల ముఠాగా ఏర్పడి గ్రామ శివారులలోని వ్యవసాయ పొలాల వద్ద రాత్రి సమయంలో ఎవరు లేని ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని ట్రాన్స్ఫార్మర్లను ప్రత్యేక సామాగ్రితో పగులగొట్టి అందులోని కాపర్ వైర్ ను దొంగలించి ట్రాన్స్ఫార్మర్ను అక్కడే వదిలి వెళ్లేవారు. అనంతరం దొంగలించిన కాపర్ వైర్లను ఆటోలో తరలించి ముద్దలుగా చేసి విక్రయించి, వచ్చిన డబ్బులను పంచుకునే వారని మల్యాల సిఐ పత్రికా ప్రకటన ద్వారా తెలపడం జరిగింది .నిందితులు మల్యాల వెలగటూర్, ధరంపురి, గొల్లపల్లి, బుగ్గారం మండలాల్లోని వివిధ గ్రామాల్లో మొత్తం తొమ్మిది దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడించడం జరిగింది.నిందితులు అయినటువంటి తపాలా బాబు, కోట శ్రీను, పుల్లపు సురేష్, సూర సురేష్ ల వద్ద నుండి ప్యాసింజర్ ఆటో, మొబైల్ ఫోన్, 39 కిలోల కాపర్ వైర్, ట్రాన్స్ఫార్మర్లు తెరవడానికి ఉపయోగపడే పాణాలు, ఇతరత్రా పనిముట్లను మల్యాల పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మల్యాల పోలీసులు తెలిపారు. ఈ దొంగల ముఠాకు సంబంధించిన ముఖ్య నాయకుడైనటువంటి తపాలా బాబు మల్యాల గ్రామ నివాసి పరారీలో ఉన్నాడని, ఇతనిని పట్టుకోవడానికి పోలీసు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మల్యాల సిఐ తెలపడం జరిగింది.ఇట్టి కేసును చేదించడంలో కృషిచేసిన మల్యాల ఎస్సై సందీప్ కుమార్, కానిస్టేబుల్ రాజేందర్, ఆంజనేయులు, విక్రాంత్, ఇతర సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## నిర్మల్ డీపీఓలో


## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**చురకలు ప్రతినిధి,నిర్మల్, సెప్టెంబర్, 17 :** ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ. జానకి షర్మిల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్పీకి నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది సమక్షంలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు.జిల్లా ఎస్పీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో విధులు నిర్వహించాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ.జానకి షర్మిలతో పాటు నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్,ఏఓ ఎం.డి. యూనస్ అలీ,సీఐలు కృష్ణ,సమ్మయ్య,మల్లేష్,గోవర్ధన్ రెడ్డి,ఆర్ఐ అడ్మిన్ రామ్ నిరంజన్,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు,డీపీఓ సిబ్బంది,ఐటీ కోర్ సిబ్బంది, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అవార్డుకు

## డాక్టర్.విష్ణుదాసు గోపాల్ రావు ఎంపిక



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 17 :** ఆయా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖులకు హైదరాబాద్ రోటరీ క్లబ్ అందిస్తున్న అంతర్జాతీయ అవార్డు హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జానపద కళాకారుడు డాక్టర్ విష్ణుదాస్ గోపాల్ రావు అంతర్జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. సంకల్ప్ ఫౌండేషన్ సహకారంతో ఈ నెల 19న శనివారం హైదరాబాద్ మాదాపూర్ లోని సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ రీజినల్ సెంటర్లో ఈ అవార్డు ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. గోపాల్ రావు గత 52 ఏళ్లుగా కళా రంగంలో అనేక సేవలందిస్తూ కళా రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ ద్వారా అనేకమంది కళాకారులను గుర్తించి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు అవార్డు తో పాటు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులను అందుకున్నారు.ఢిల్లీ,అండమాన్ నికోబార్,కువైట్, లండన్,అమెరికా ప్రాంతాల్లో ఆయన ప్రదర్శనలు ఇచ్చారు.తనకు అవార్డు ప్రధానం చేస్తున్న రోటరీ క్లబ్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గోపాలరావు వెల్లడించారు.

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 17 :** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన వడ్లకొండ సత్తయ్యను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు.ఈ సందర్భంగా సత్తయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి సత్తయ్యకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# అసంపూర్తి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలి

**-వేలాది పేద కుటుంబాలకు అద్దె ఇండ్ల నుంచి విముక్తి కల్పించాలి**
**-రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎంఐఎం నేతల వినతి**
**-పెండింగ్ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ**



**కరీంనగర్, సెప్టెంబర్ 16 :** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి హావేలి మండలం బద్దిపల్లి గ్రామంలో 2004 నుంచి 2014 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయించి, వినియోగంలోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని నిధులు విడుదల చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు సయ్యద్ ఇబ్రహీం, మాజిద్ హుస్సేన్, రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కొత్తపల్లి మండలము బద్దిపల్లి గ్రామంలో 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో.. కరీంనగర్ పట్టణానికి చెందిన అన్ని వర్గాల పేద ప్రజలకు సొంత ఇంటి కళను సాకారం చేసి, వారి దారిద్ర్యాన్ని దూరం చేయాలనే దృఢ సంకల్పంతో ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుమారు 4000మంది పేద ప్రజలను ఎంపిక చేసి,వారికి నివేశన స్థలాలు కేటాయించి ,ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది. ఇందిరమ్మ బిల్లులను దఫా దఫాలుగా ఇండ్ల నిర్మాణానికి నిధులు కేటాయించింది.ఇందులో సుమారు 50శాతం ఇండ్లు పూర్తతయ్యాయి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలో ప్రభుత్వం మారాక,అప్పటి రాష్ట్రప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు నిధుల మంజూరును నిలిపోయి వేయడంతో,ఈ4వేల ఇండ్లలో సుమారు యాభై శాతం ఇందిరమ్మ ఇండ్లు కొన్ని 80శాతం,ఇంకొన్ని 50శాతం అసంపూర్తి దశలో మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నందున ఈఅసంపూర్తి నిర్మాణాల ను పూర్తి చేయించడానికి ఈపేద కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారుల చేత క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి అసంపూర్తి లో ఉన్న ఇండ్ల నిర్మాణాలను సర్వే చేయించి, ఈ ఇండ్ల నిర్మాణాలకు సరిపడా నిధులను మంజూరు చేయించి పెండింగ్లో ఉన్న ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేయించి పేద ప్రజలకు అందే విధంగా వినియోగంలోకి తీసుకొచ్చి అన్ని వర్గాల పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇందిరమ్మ పెండింగ్ ఎండ్ల నిర్మాణానికి నిధులను సమకూర్చేలా కృషి చేస్తానని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఎంఐఎం కార్పొరేటర్లు సయ్యద్ ఇబ్రహీం,మాజీద్ హుస్సేన్ నాయకులు ఎంఏ సలీం,యూసుఫోద్దీన్ బాబు భాయి,తయ్యబ్,తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 17 :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ధర్మపురి పట్టణం తో పాటు మండలం లోని వివిధ గ్రామాల లో ఘనంగా నిర్వహించారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి,ఎంపీడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పత్తి రవీందర్, గ్రామాల్లో ని పంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి అనంతరం జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా సెప్టెంబర్ 17,1948 చారిత్రక ప్రాధాన్యతను,తెలంగాణ ప్రజా ఉద్యమాల చరిత్రను స్మరించుకున్నారు. తెలంగాణకోసం పోరాడిన వీరయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రజా సంక్షేమం, పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సహాయ సహకారాలతో ధర్మపురి పట్టణంలో రహదారులు,డ్రైనేజీలు,తాగునీరు, పారిశుధ్యం,ఇందిరమ్మ ఇళ్లు,పచ్చదనం-పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం తదితర రంగాల్లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ప్రజల భాగస్వామ్యంతో ధర్మపురి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఇందారపు రామన్న,కౌన్సిలర్లు,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇబ్బందులు లేకుండా గణేష్ నిమజ్జన ఏర్పాట్లు

**-ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి**



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 17:** ధర్మపురి పట్టణంలో గణేష్ నిమజ్జనం కు ప్రజల ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి తెలిపారు. గురువారం ధర్మపురి గోదావరి నది వద్ద గణేష్ నిమజ్జన ఘాట్లలో జరుగుతున్న ఏర్పాట్లను ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రాంనర్సింహ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు, ఎస్ఐ నాగపూరి సదాకర్ లతో కలిసి పరిశీలించారు.నిమజ్జన సమయంలో భక్తులు,యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. భారీ గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి తరలివచ్చే మార్గంలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల ను తొలగించేలా చర్యలు చేపట్టారు. విగ్రహాలు తరలించే మార్గంలో విద్యుత్ తీగల వల్ల ఎలాంటి ఆటంకాలు కలగకుండా వాటిని పైకి కట్టేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులతో చైర్‌పర్సన్ ప్రత్యక్షంగా చర్చించారు.నిమజ్జన మార్గంలో ప్రజలకు,భక్తులకు తగినంత వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, ఘాట్ల వద్ద కూడా అవసరమైన లైటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు.నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే నిమజ్జన మార్గంలోని రోడ్లపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చి,వాహనాల రాకపోకలకు, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జన సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన బందోబస్తు చేపట్టాలని పోలీస్‌శాఖ అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఇందారపు రామన్న , కౌన్సిలర్లు సంగి ఆనంద్ , చుక్క సంధ్యా కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# సరైన పోషణతో సంపూర్ణ ఆరోగ్యం



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 17 :** సరైన పోషణ మహిళ లకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు.జిల్లా శిశు సంక్షేమా శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి పోషణ మాసం కార్యక్రమం ధర్మపురి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థాయి సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8వరకు నిర్వహిస్తున్న, మండల స్థాయి 9వ పోషణ మాసం కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా మూడేళ్లలోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారంపై అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పోషణ మాసం ద్వారా పౌష్టికాహారం,ఆరోగ్యం,పరిశుభ్రత, తల్లిపాల ప్రాధాన్యత,చిన్నారుల ఎదుగుదల,రక్తహీనత నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆరోగ్యకరమైన తరం కోసం ప్రతి కుటుంబం పోషకాహారంపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్,సిడిపిఓ అధికారి వాణిశ్రీ,ఏసీడిపిఓ అధికారి మౌనిక,అంగన్వాడి కేంద్రాల సూపర్వైజర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 17 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజలు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో నిజాం నిరంకుశ రాజరిక విధానాలను ఎదిరించి,పోరాడి ప్రజా స్వామ్య పాలనకు అంకురార్పణ చేశారన్నారు చరిత్రాత్మకమైన ఈ రోజును నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుల సాహసాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షులు పి.అశోక్ రావు,బొల్లం విజయ్,ఎం.డి.యాకుబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,నాయకులు పురుషోత్తం రావు,భాస్కర్ రావు,బాలయ్య,రాజేశ్వర్, గంగాధర్, దుబ్బేశం,శివానందం,ఎం.డి.ఇక్బల్,జాఫర్,కరుణ,విజయలక్ష్మి పాల్గొన్నారు.

## విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 17 :** మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి గోవిందమాంబ ఆలయంలో గురువారం జగద్గురు శ్రీశ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, విశ్వకర్మ భగవాన్‌ను భక్తిశ్రద్ధలతో కొలిచారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఇల్లెందుల రాజు, ఉపాధ్యక్షులు నరహరి,బెజ్జారపు శ్రీధర్, బ్రహ్మయ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.